పై వంతెన మరింత ఆలస్యం!

లింగంపల్లి ఆర్‌ఓబీ వద్ద వంతెనకు మోక్షమెప్పుడో?

రైల్వేశాఖ మార్పులతో మారిన ప్రణాళికలు..పెరిగిన బడ్జెట్

ఇప్పటికే రూ.140 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

గచ్చిబౌలి, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పై వంతెన మరింత ఆలస్యం అవుతోంది. అందుకు కారణం ప్రణాళికల మార్పులు, బడ్జెట్ పెరగడం వంటి సాంకేతిక కారణాలతో మరింత ఆలస్యం కావచ్చని పేర్కొంటున్నారు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చిన్న పాటి వర్షానికే వరదనీరు చేరుకుని బ్రిడ్జి వద్ద రాకపోకలు స్తంభించిపోతున్నాయి. రోజుల తరబడి లింగంపల్లి, గచ్చిబౌలి రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య దాదాపు 30ఏళ్లుగా కొనసాగుతోంది. గుల్‌మొహర్ పార్కు వద్ద ఉన్న చౌరస్తా వద్ద ట్రాఫిక్ స్తంభించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు ప్రాంతాల్లో నిత్యం వాహన దారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లింగంపల్లి ఆర్‌ఓబీ వద్ద పై వంతెన నిర్మించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దీనికోసం రూ.140 కోట్లు మంజూరు చేసింది. అయితే రైల్వే శాఖ ఆధీనంలో ఉన్న ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ఆ శాఖ అధికారులు అంగీకారం తెలపలేదు. దీంతో జీహెచ్‌ఎంసీ అధికారులతో సమావేశాలు నిర్వహించడంతో అంగీకరించినట్లు తెలిసింది. కేవలం



కెబుల్ బ్రిడ్జి విధంగా పై వంతెన నిర్మించాలని అందుకు రూ.84 కోట్లు ఖర్చవుతుందని, ఆ డబ్బులు రైల్వేకు చెల్లిస్తే పనులు ప్రారంభిస్తామని ఖరాఖండిగా చెప్పారు. దీంతో జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రతిపాదనలు మార్చారు. ముందుగా ప్రతిపాదించిన ప్రకారం గిడ్డంగి నుంచి శాంటామారియా స్కూల్ వరకు నిర్మించేందుకు నిర్ణయించడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రైల్వేశాఖ మార్పులతో శాంటామారియా పాఠశాల నుంచి గుల్‌మొహర్ పార్కు వరకు వంతెన నిర్మించాలని నిర్ణయించారు. దీంతో నిధులు ఎక్కువ కావడంతో నిర్మాణం మరింత ఆలస్యమవుతోంది. దీంతో లింగంపల్లి గిడ్డంగి నుంచి లింగంపల్లి చౌరస్తా వరకు వందఅడుగుల రోడ్డును విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు. అందుకు అనుగుణంగా అధికారులు ఇరువైపులా ఉన్న ఆస్తులను సేకరించాల్సి వుంది. సుమారు రూ.34 కోట్లతో ఆస్తులు సేకరించేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారు. అందులో భాగంగా హద్దులు ఏర్పాటు చేయడం, స్థల యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆర్‌ఓబీ చిన్నగా ఉండటంతో చిన్నపాటి వర్షంతో వాటర్ నిలిచి రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించతలపెట్టారు. లింగంపల్లి నుంచి గుల్‌మొహర్ పార్కు వరకు 60 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని అధికారులు గుర్తించారు. కి.మీ పొడవున పై వంతెన నిర్మించనున్నారు. స్థల సేకరణ కూడా జరిగిందని అధికారులు తెలిపారు. రైల్వేశాఖ నుంచి అనుమతులు రావడంతో ఆ శాఖకు నిధులు చెల్లిస్తే పనులు ప్రారంభమవుతాయి. ఈ తంతు పూర్తవడానికి కొంత సమయం పడుతుందని అధికార వర్గాల సమాచారం.

> **ప్రభుత్వానికి నివేదించాం**
>
> గుల్‌మొహర్‌పార్కు నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా వరకు ముందుగా ప్రతిపాదించిన ప్రకారం రోడ్డును 100 అడుగుల నుంచి 80 అడుగుల వరకు ప్రభుత్వానికి నివేదించాం. వంద అడుగులరోడ్డు వరకు విస్తరిస్తే ప్రజలు చాలా నష్టపోతారు. అందుకని 80అడుగుల మేర విస్తరించాలని కోరాం. ఈ విధానంతో ప్రజలు తక్కువగా నష్టపోతున్నారు.
>
> -ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

కూకట్‌పల్లి డీఐ వెంకటేశం బదిలీ



కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశం జగద్గిరిగుట్ట పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సైబరాబాద్ కమిషనరేట్‌లో వీఆర్‌లో ఉన్న ఎం.కొండల్‌రావు కూకట్‌పల్లికి రానున్నారు. సౌమ్యుడిగా గుర్తింపు తెచ్చుకున్న వెంకటేశంకు హత్యలు, దొంగతనాలు వంటి కేసులను త్వరితగతిన ఛేదిస్తారనే పేరుంది.

బేబీ పాండ్‌లో పూడిక తీత

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ బేబీ పాండ్‌లో పూడిక తీత పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇటీవల ఇక్కడ వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగిన విషయం తెలిసిందే.


బేబీ పాండ్‌లో పూడిక తీస్తున్న దృశ్యం

ఎప్పటికప్పుడు ఇనుము, ఇతర సామగ్రిని పాండ్ నుంచి బయటకు తీయగా, తాజాగా పేరుకుపోయిన వ్యర్థాలు, మట్టిని తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దేవీ నవరాత్రి ఉత్సవాల అనంతరం అమ్మవారి విగ్రహాలను, బతుకమ్మ సంబురాల అనంతరం బతుకమ్మలను ఇక్కడే నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కూకట్‌పల్లి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని 46 మంది లబ్ధిదారులకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లికి చెందిన 46 మందికి రూ.16లక్షల మూడు వేలు చెక్కులను అందజేశారు.


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

డ్రైనేజీ పనుల కోసం కాలనీల్లో పర్యటన

అల్లాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ శనివారం జలమండలి గాయత్రి నగర్ సెక్షన్ మేనేజరు అన్వేత్ కుమార్‌తో కలిసి జేకే పాయింట్, కడిచూర్, గాయత్రి నగర్ 60 ఫీట్ల రోడ్డు, హరిహర టెంపుల్, తులసి నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. అవసరమైన చోట భూగర్భ డ్రైనేజీ పనుల కోసం పరిశీలించారు. తమ డివిజన్‌లో దాదాపు అన్ని కాలనీలలో నీటి, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ వంటి సదుపాయాల కల్పన పూర్తయిందని, మిగిలిన వాటిని కూడా పూర్తి చేయిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సయద్ నజీర్, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, నూర్‌ఖాన్, సంపత్ రెడ్డి, సాంబయ్య, కాశీనాథ్, సత్యమ్మ, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.


జలమండలి సెక్షన్ మేనేజర్‌తో కలిసి మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, సెప్టెంబరు13 (ఆంధ్ర జ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శనివారం హైదర్‌నగర్ డివిజన్ సెవెన్‌హిల్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వచ్ఛవాయు దివాస్, వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా దేవాలయంలో సుదర్శన హోమంలో కార్పొరేటర్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛవాయు దివాస్, వన మహోత్సవంలో భాగంగా మొక్కలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ హార్టికల్చర్ విభాగం దాసు, సిబ్బంది, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


మొక్కలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



లోక్ అదాలత్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఏడీజే వెంకటేశ్వరరావు


హాజరైన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు

రాజీయే రాజమార్గం

● లోక్ అదాలత్‌లో కేసులకు శాశ్వత పరిష్కారం

● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 3వ అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఇరుపక్షాల ఆమోదంతో కేసులకు సత్వర, శాశ్వత పరిష్కారం చూపించేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 3వ అదనపు న్యాయమూర్తి (ఏడీజే) ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. కూకట్‌పల్లి కోర్టులో శనివారం నిర్వహించిన 3వ జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, న్యాయం కోసం ఒకరిపై మరొకరు కేసు పెట్టుకోవడం వల్ల సమయం, డబ్బు వృధా కావడంతో పాటు మానసిక వేదన ఎంతో ఉంటుందన్నారు. రాజీయే రాజమార్గంగా భావించి ఇరుపక్షాలు అంగీకరిస్తే లోక్ అదాలత్ తీర్పు తుది తీర్పు అవుతుందన్నారు. కోపతాపాలకు పోయి పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగే వారికి పోలీసులు, న్యాయవాదులు లోక్ అదాలత్ ద్వారా వారి కేసులకు పరిష్కారం చూపడంలో కీలకంగా వ్యవహరిస్తూ పెండింగ్ కేసులను తగ్గించేందుకు కృషి చేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేసు ఏదైనా సరే ఇరు పక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా తీర్పు ఉంటుందన్నారు. ఇక్కడ మీకు న్యాయమూర్తి క్లీన్ చిట్ ఇచ్చారంటే పై కోర్టుల్లో అప్పీల్‌కు కూడా అవకాశం ఉండదన్నారు. కూకట్‌పల్లి కోర్టులో 5,832 కేసులకు పరిష్కారం లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 6వ అదనపు జిల్లా న్యాయ మూర్తి సి.పావని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్‌రెడ్డి, ఇతర న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.ఎన్.చందన ఓ ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్) కోర్సుల్లో సీట్ల కోసం ఈనెల 15నుంచి 19వ తేదీ వరకు కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దోస్త్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.425, అన్నీ ఒరిజనల్స్‌తో పాటు రెండు సెట్స్ జిరాక్స్ కాపీలను ఇవ్వాల్సి ఉంటుంది. ఇంటర్, పదోతరగతి మెమోలు, బోనఫైడ్ ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు సర్టిఫికెట్లు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలి. మరిన్ని వివరాలకు దోస్త్ అకడమిక్ కో ఆర్డినేటర్ ఎన్.సాయి కొండలు 8179561193, 9885531331 నంబర్లలో సంప్రదించవచ్చు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లిలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడిచేసి ఎనిమిది మంది ని శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. వివేకానందనగర్‌లోని శారుదయా నిలయం ఫ్లాట్ నంబర్ 102లో డబ్బులతో త్రీ కార్డ్స్ పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేశారు. నిర్వాహకుడు దాసరి శ్రీనివాస్, వకట రామకృష్ణ, వడ్డెర రాములు, యనమల నాగేశ్వరరావు, కుంటాల మల్లికార్జున, రాంరెడ్డి గంగాధర్‌రెడ్డి, కుంచాల మాలకొండయ్య, బత్తుల వెంకటరత్నం ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.55,670 నగదు, మూడు సెట్ల ప్లే కార్డ్స్, ఎనిమిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని ఎస్‌ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుండె దడకు చికిత్స విజయవంతం



వివరాలు వెల్లడిస్తున్న ఆస్పత్రి చైర్మన్ రామచంద్ర, డైరెక్టర్ సుబ్బారావు

హైదర్‌నగర్, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): కార్డియాలజీ రంగంలో కొత్త మైలురాయిని నమోదు చేస్తూ హోలిస్టిక్ హాస్పిటల్ భారతదేశంలోనే తొలిసారిగా అల్ట్రా ఫాస్ట్ క్యూ డాట్ అబ్లేషన్ టెక్నాలజీని ఉపయోగించి గుండె దడకు విజయవంతంగా చికిత్స చేశారు. అట్రియల్ ఫైబ్రిలేషన్ చికిత్సలో వినూత్న మార్గం చూపుతున్న ఈ పద్ధతిని ఆస్పత్రి చైర్మన్ వీఎస్ రామచంద్ర నేతృత్వంలోని బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ మేరకు శనివారం నిజాంపేట రోడ్డులోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గుండె అసహజంగా, వేగంగా కొట్టుకునే పరిస్థితినే అట్రియల్ ఫైబ్రిలేషన్ అంటారని, ఇది బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్‌కు దారితీసే ప్రమాదం కలిగివుంటుందని తెలిపారు. ఈ శస్త్రచికిత్స వల్ల రోగికి ప్రమాదం ఏర్పడకుండా వేగంగా కొలుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు ఏడుగురికి ఈ విధానంలో చికిత్స అందించామని వారంతా పూర్తి ఆరోగ్యంతో ఒక్కరోజులోనే డిశ్చార్జ్ అయ్యారని వివరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ సుబ్బారావు, డాక్టర్లు బిజు గోవింద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరి అదృశ్యం

హైదర్‌నగర్,సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో తాను చదువుతున్న కోర్సు నచ్చకపోవడంతో మనస్తాపానికి గురై ఓ విద్యార్థిని అదృశ్యమైన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్సై నజీర్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా రైకల్ గ్రామానికి చెందిన కైతి రాజశ్రీ(20) రెండు రోజుల క్రితం జేఎన్‌టీయూ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరంలో చేరింది. మెట్రాలజీ కోర్సులో అడ్మిషన్ పొందిన ఆమె తనకు ఆ కోర్సు ఇష్టం లేదని తండ్రి శంకర్‌కు చెప్పింది. వచ్చే ఏడాది కోర్సు మార్చుకోవచ్చని తండ్రి నచ్చచెప్పడంతో రెండు రోజుల క్రితం హాస్టల్‌లో చేరింది. అయితే, శుక్రవారం మధ్యాహ్నం వరకు జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ఉన్న రాజశ్రీ తన స్నేహితులతో మెట్రాలజీ కోర్సు నచ్చడం లేదని చెప్పి తన ఫోన్‌ను అక్కడే వదిలేసి క్యాంపస్ నుంచి వెళ్లిపోయింది. దీంతో స్నేహితులు తండ్రి శంకర్‌కు సమాచారం ఇచ్చారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌కు వచ్చి విచారించిన తండ్రికి కుమార్తె ఆచూకీ లభించకపోడంతో కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


విద్యార్థిని రాజశ్రీ

● ఉద్యోగం రాకపోవడంతో వ్యక్తి..

తాను చేస్తున్న ఉద్యోగం పోయి మరో ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండాపోయాడు. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో నివాసం ఉండే దుస్సా సత్యనారాయణ(42) మాదాపూర్‌లోని సింధు ఆస్పత్రిలో సెక్యూరిటీ ఇన్‌చార్జిగా పని చేసేవాడు. నాలుగు నెలల క్రితం హాస్పిటల్‌లో దొంగతనం చేశాడని సత్యనారాయణతో పాటు మరో ఇద్దరిపై హెచ్‌ఆర్ మేనేజర్ కేసు పెట్టి ఉద్యోగం నుంచి తొలగించాడు. ఆ తర్వాత అతను వేరేచోట ఉద్యోగం కోసం ప్రయత్నించగా ఉద్యోగం దొరకలేదు. దీంతో తీవ్ర నిరాశలో ఉన్న సత్యనారాయణ చెన్నైలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ ఉందని కుటుంబసభ్యులకు చెప్పి గురువారం ఇంటి నుంచి వెళ్లాడు. శనివారం ఉదయం 6 గంటల సమయంలో కూకట్‌పల్లికి చెందిన ఓ ప్రెస్ రిపోర్టర్‌కు తాను చనిపోతున్నానని తన సెల్‌ఫోన్ నుంచి సత్యనారాయణ మెసేజ్ పెట్టాడు. తన చావుకు సింధు ఆస్పత్రి హెచ్‌ఆర్ మేనేజర్, మరికొంతమంది కారణమని, వారు తనపై తప్పుడు కేసుపెట్టి మానసికంగా వేధించారని, తన ఉద్యోగ అవకాశాలు దెబ్బతీశారని మెసేజ్‌లో పేర్కొన్నాడు. ఈ విషయం తెలుసుకున్న సత్యనారాయణ భార్య రమ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


సత్యనారాయణ

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 17, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 28, బజ్జి మిర్చి 35, కాకరకాయ 26, బీరకాయ 45, క్యాబేజీ 18, బీన్స్ 45, క్యారెట్ 37, గోబి పువ్వు 25, దొండకాయ 28, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 25, క్యాప్సికం 55, ఆలుగడ్డ 21, కీర 20, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


పంచమి కాలనీలో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

సీసీరోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పంచమి కాలనీలో జరుగుతున్న సీసీరోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గణేషన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సత్కారం

కూకట్‌పల్లి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సాంఘీక శాస్త్ర విభాగంలో మూసాపేట జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన టీచర్ రాధ జయలక్ష్మీ మేడ్చల్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడంపై సహ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి చదువులో వెనకబడకుండా ఉండాలని వారు చదువులో ముందుకు సాగేలా తనవంతు సహకారం అందించారు. 2002లో రంగారెడ్డి జిల్లా కందవాడలో ఉపాధ్యాయురాలిగా చేరారు. గత 24 ఏళ్లుగా నిరంతరంగా సాంఘీక శాస్త్రంలో బోధిస్తూనే రాష్ట్ర స్థాయిలో రిసోర్స్ పర్సన్‌గా సేవలు అందించారు. అలాగే ఎస్‌ఈఆర్‌టీలో, పాఠ్యపుస్తకాలు, కరికులమ్‌లో భాగస్వామ్యమయ్యారు. సహ ఉపాధ్యాయులకు టీచింగ్‌లో కావలసిన నైపుణ్యాలు అందించేవారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో చదువులు ఆపకూడదన్న సంకల్పంతో వెనకబడిన విద్యార్థులపై శ్రద్ధ కనబరిచేవారు. నార్సింగ్ పాఠశాలలో పనిచేసే సమయంలో విద్యార్థి ఆసిఫ్‌కు ఆ సమయంలో కొంత సహకారం అందించడంతో ఇప్పుడు అతడు ఉస్మానియా యూనివర్సిటీలో ఎంటెక్ చదువుతున్నాడు. టీచర్స్ యూనియన్ పరంగా ఎస్టీయూలో రాష్ట్ర స్థాయిలో అసోసియేట్ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పలు సెమినార్లలో థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలలో కూడా హాజరైనట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జిల్లా విద్యాధికారి విజయకుమారి చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు.


డీఈవో విజయకుమారి చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న రాధజయలక్ష్మి

చెరువు సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ విలేజ్ లోని పెద్ద కుడి చెరువు సుందరీకరణ పనులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. అభివృద్ధి పనులలో భాగంగా రూ. 1.93 కోట్లతో చెరువులో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న మురుగు మళ్లింపు కాలువ నిర్మాణం పనులను చేపడుతున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, మక్త మహబూబ్ పేట్ విలేజ్‌లోని పెద్దకుడి చెరువు సుందరీకరణ, డ్రైనేజీ వ్యవస్థ మళ్లింపు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కోరారు. పనులలో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపారు. చక్కటి ఆహ్లాదకరంగా చెరువును పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామని తెలిపారు. అలుగు మరమ్మతులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ చెరువు చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

పెన్షనర్ల సమస్యలపై పోరాడుతూనే ఉంటాం

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సాగిస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్‌రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె.వైకుంఠరావు అన్నారు. బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలో సభ్యుల సమావేశంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పెన్షన్ కోసం జరిపిన సుదీర్ఘపోరాటంలో సాధించిన విజయం వల్ల 900 మంది అర్హులలో 700 మందికి ఉన్నత పెన్షన్ మంజూరైందని తెలిపారు. అసోసియేషన్ నిర్వహించిన అవిశ్రాంత పోరాటం వల్లే ఇది సాధించగలిగామన్నారు. మిగిలిన వారికి సైతం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత పెన్షన్ కోసం పీఎఫ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2016కంటే ముందు పదవీవిరమణ చెందిన సీనియర్ కార్మికులకు కనీస పెన్షన్ అందేందుకు అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటం సాగించాల్సిన అవసరముందని, అందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామారావు, డిప్యూటీ కార్యదర్శి ప్రభాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి మోహన్, సభ్యులు వెంకట్ రెడ్డి, కమ్మ రాధాకృష్ణ, దేవేంద్రాచారి, నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బోరబండ ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం



అల్లాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కలిగిన ట్రైను సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 25 నుంచి పునరుద్ధరించినవి.

%% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు అవటం, సమయ సూచికలో మార్పుల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించవచ్చు.

లింగంపల్లి వైపునకు:

ఉదయం 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12

మధ్యాహ్నం 12:01&&

సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++

రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++ అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా వైపునకు (వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలకపేట):

ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&

సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36

రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు: (వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీ-కా-పుల్)

ఉదయం 07:20, 08:15, 10:05, సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గుడ, రామకిష్టాపురం, అమ్ముగుడ, అల్వాల్, బోలారం, గుండ్ల పోచంపల్లి, గౌడవల్లి)

ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గుడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి) సాయంత్రం 17:36.

పై వంతెన మరింత ఆలస్యం!

లింగంపల్లి ఆర్ఓబీ వద్ద వంతెనకు మోక్షమెప్పుడో?
రైల్వేశాఖ మార్పులతో మారిన ప్రణాళికలు..పెరిగిన బడ్జెట్
ఇప్పటికే రూ.140 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం



గచ్చిబౌలి, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పై వంతెన మరింత ఆలస్యం అవుతోంది. అందుకు కారణం ప్రణాళికల మార్పులు, బడ్జెట్ పెరగడం వంటి సాంకేతిక కారణాలతో మరింత ఆలస్యం కావచ్చని పేర్కొంటున్నారు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చిన్న పాటి వర్షానికే వరదనీరు చేరుకుని బ్రిడ్జి వద్ద రాకపోకలు స్తంభించిపోతున్నాయి. రోజుల తరబడి లింగంపల్లి, గచ్చిబౌలి రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య దాదాపు 30ఏళ్లగా కొనసాగుతోంది. గుల్‌మొహర్ పార్కు వద్ద ఉన్న చౌరస్తా వద్ద ట్రాఫిక్ స్తంభించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు ప్రాంతాల్లో నిత్యం వాహన దారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లింగంపల్లి ఆర్ఓబీ వద్ద పై వంతెన నిర్మించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దీనికోసం రూ.140 కోట్లు మంజూరు చేసింది. అయితే రైల్వే శాఖ ఆధీనంలో ఉన్న ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ఆ శాఖ అధికారులు అంగీకారం తెలపలేదు. దీంతో జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశాలు నిర్వహించడంతో అంగీకరించినట్లు తెలిసింది. కేవలం కెబుల్ బ్రిడ్జి విధంగా పై వంతెన నిర్మించాలని అందుకు రూ.84 కోట్లు ఖర్చవుతుందని, ఆ డబ్బులు రైల్వేకు చెల్లిస్తే పనులు ప్రారంభిస్తామని ఖరాఖండిగా చెప్పారు. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు ప్రతిపాదనలు మార్చారు. ముందుగా ప్రతిపాదించిన ప్రకారం గిడ్డంగి నుంచి శాంటామారియా స్కూల్ వరకు నిర్మించేందుకు నిర్ణయించడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రైల్వేశాఖ మార్పులతో శాంటామారియా పాఠశాల నుంచి గుల్‌మొహర్ పార్కు వరకు వంతెన నిర్మించాలని నిర్ణయించారు. దీంతో నిధులు ఎక్కువ కావడంతో నిర్మాణం మరింత ఆలస్యమవుతోంది. దీంతో లింగంపల్లి గిడ్డంగి నుంచి లింగంపల్లి చౌరస్తా వరకు వందఅడుగుల రోడ్డును విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు. అందుకు అనుగుణంగా అధికారులు ఇరువైపులా ఉన్న ఆస్తులను సేకరించాల్సి వుంది. సుమారు రూ.34 కోట్లతో ఆస్తులు సేకరించేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారు. అందులో భాగంగా హద్దులు ఏర్పాటు చేయడం, స్థల యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆర్ఓబీ చిన్నగా ఉండటంతో చిన్నపాటి వర్షంతో వాటర్ నిలిచి రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించతలపెట్టారు. లింగంపల్లి నుంచి గుల్‌మొహర్ పార్కు వరకు 60 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని అధికారులు గుర్తించారు. కి.మీ పొడవున పై వంతెన నిర్మించనున్నారు. స్థల సేకరణ కూడా జరిగిందని అధికారులు తెలిపారు. రైల్వేశాఖ నుంచి అనుమతులు రావడంతో ఆ శాఖకు నిధులు చెల్లిస్తే పనులు ప్రారంభమవుతాయి. ఈ తంతు పూర్తవడానికి కొంత సమయం పడుతుందని అధికార వర్గాల సమాచారం.

ప్రభుత్వానికి నివేదించాం

గుల్‌మొహర్‌పార్కు నుంచి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు ముందుగా ప్రతిపాదించిన ప్రకారం రోడ్డును 100 అడుగుల నుంచి 80 అడుగుల వరకు ప్రభుత్వానికి నివేదించాం. వంద అడుగులరోడ్డు వరకు విస్తరిస్తే ప్రజలు చాలా నష్టపోతారు. అందుకని 80అడుగుల మేర విస్తరించాలని కోరాం. ఈ విధానంతో ప్రజలు తక్కువగా నష్టపోతున్నారు.

-ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



వివరాలు వెల్లడిస్తున్న ఆస్పత్రి చైర్మన్ రామచంద్ర, డైరెక్టర్ సుబ్బారావు

గుండె దడకు చికిత్స విజయవంతం

హైదర్‌నగర్, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): కార్డియాలజీ రంగంలో కొత్త మైలు రాయి ని నమోదు చేస్తూ హోలిస్టిక్ హాస్పిటల్ భారతదేశంలోనే తొలిసారిగా అల్ట్రా ఫాస్ట్ క్యూ డాట్ అబ్లేషన్ టెక్నాలజీని ఉపయోగించి గుండె దడకు విజయవంతంగా చికిత్స చేశారు. అట్రియల్ ఫైబ్రిలేషన్ చికిత్సలో వినూత్న మార్గం చూపుతున్న ఈ పద్ధతిని ఆస్పత్రి చైర్మన్ వీఎస్ రామచంద్ర నేతృత్వంలోని బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ మేరకు శనివారం నిజాంపేట రోడ్డులోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గుండె అసహజంగా, వేగంగా కొట్టుకునే పరిస్థితినే అట్రియన్ ఫైబ్రిలేషన్ అంటారని, ఇది బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్‌కు దారి తీసే ప్రమాదం కలిగివుంటుందని తెలిపారు. ఈ శస్త్రచికిత్స వల్ల రోగికి ప్రమాదం ఏర్పడకుండా వేగంగా కొలుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు ఏడుగురికి ఈ విధానంలో చికిత్స అందించామని వారంతా పూర్తి ఆరోగ్యంతో ఒక్కరోజులోనే డిశ్చార్జ్ అయ్యారని వివరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ సుబ్బారావు, డాక్టర్లు బిజు గోవింద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటండి : నార్నె

హైదర్‌నగర్, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శనివారం హైదర్‌నగర్ డివిజన్ సెవెన్‌హిల్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వచ్ఛవాయు దివాస్, వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా దేవాలయంలో సుదర్శన హోమంలో కార్పొరేటర్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ వాయు దివాస్, వన మహోత్సవంలో భాగంగా మొక్కలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ హార్టికల్చర్ విభాగం దాసు, సిబ్బంది, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



పంచమి కాలనీలో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

సీసీరోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పంచమి కాలనీలో జరుగుతున్న సీసీరోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గణేషన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఆదర్శనగర్‌లో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న రవియాదవ్

కాలనీలలో బీఆర్ఎస్ నాయకుల పాదయాత్ర

గచ్చిబౌలి, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్, నెహ్రూనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు శనివారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని వారికి తెలిపారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, మురుగు నీరు సమస్యలు అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవియాదవ్ స్పందించి ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులతో డైరెక్టర్ రామేశ్వరరావు

ఎస్కీలో పీజీ స్టడీస్ స్కూల్ విద్యార్థులకు వీడ్కోలు

రాయదుర్గం, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో శనివారం పీజీ స్టడీస్ స్కూల్ విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం డైరెక్టర్ రామేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యను విజయవంతంగా పూర్తిచేసినందుకు అభినందనలు తెలిపారు. కష్టపడి పనిచేయడం, నిజాయితీ, నూతనత వంటి విలువలు ఆచరించి తమ వృత్తి జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. దేశపురోగతికి తమ వంతు సహకారం అందిస్తూ విజయాలతో నిండిన భవిష్యత్‌ను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు

గచ్చిబౌలి, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చాంద్‌పాష మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి కిరణ్ కుమార్‌రెడ్డి అని తెలిపారు.



కిరణ్‌కుమార్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చాంద్‌పాష

చెరువు సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ విలేజ్‌లోని పెద్ద కుడి చెరువు సుందరీకరణ పనులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. అభివృద్ధి పనులలో భాగంగా రూ. 1.93 కోట్లతో చెరువులో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న మురుగు మళ్లింపు కాలువ నిర్మాణం పనులను చేపడుతున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, మక్త మహబూబ్ పేట్ విలేజ్‌లోని పెద్దకుడి చెరువు సుందరీకరణ, డ్రైనేజీ వ్యవస్థ మళ్లింపు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కోరారు. పనులలో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపారు. చక్కటి ఆహ్లాదకరంగా చెరువును పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామని తెలిపారు. అలుగు మరమ్మతులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ చెరువు చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై పోరాడుతూనే ఉంటాం : వైకుంఠరావు



సమావేశంలో ప్రసంగిస్తున్న అధ్యక్షుడు వైకుంఠరావు

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సాగిస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె.వైకుంఠరావు అన్నారు. బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీలో సభ్యుల సమావేశంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పెన్షన్ కోసం జరిపిన సుదీర్ఘపోరాటంలో సాధించిన విజయం వల్ల 900 మంది అర్హులలో 700 మందికి ఉన్నత పెన్షన్ మంజూరైందని తెలిపారు. అసోసియేషన్ నిర్వహించిన అవిశ్రాంత పోరాటం వల్లే ఇది సాధించగలిగామన్నారు. మిగిలిన వారికి సైతం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత పెన్షన్ కోసం పీఎఫ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2016కంటే ముందు పదవీవిరమణ చెందిన సీనియర్ కార్మికులకు కనీస పెన్షన్ అందేందుకు అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటం సాగించాల్సిన అవసరముందని, అందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామారావు, డిప్యూటీ కార్యదర్శి ప్రభాకర్ రావు, సంయుక్త కార్యదర్శి మోహన్, సభ్యులు వెంకట్‌రెడ్డి, కమ్మ రాధాకృష్ణ, దేవేంద్రాచారి, నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత కార్మికులపై వివక్ష వీడాలి



ఎంఐజీ ప్రధాన గేటు ఎదుట ఆందోళన చేస్తున్న విశ్రాంత కార్మికులు

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ యాజమాన్యం మొండివైఖరి విడనాడి ఎంఐజీ కాలనీవాసులు, విశ్రాంత కార్మికుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మాజీ కార్మికులు కోరారు. ఎంఐజీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోన్న బీహెచ్ఈఎల్ యాజమాన్య వైఖరికి నిరసనగా శనివారం కాలనీలోని ప్రధాన ఎస్ఎల్ఎన్ బేకరీ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ప్లకార్డులను చేతబట్టి, యాజమాన్య చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు వైకుంఠరావు, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామారావు మాట్లాడుతూ, పరిశ్రమ కోసం దశాబ్దాలు కష్టపడి పనిచేస్తే.. కార్మికులపై యాజమాన్యం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వాపోయారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల ఎస్‌బీఐ నుంచి ఎంఐజీకాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని యాజమాన్యం మూసివేయడంతో జనరల్ ఆసుపత్రికి వెళ్లే విశ్రాంత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసుపత్రికి వెళ్లేవారికి సడలింపు ఇవ్వాలని కోరుతూ యాజమాన్యానికి వినతిపత్రాన్ని సైతం అందచేశామన్నారు. కాగా యాజమాన్య కనీస స్పందన కరువైందన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు దేవేంద్రాచారి, పాటి సత్యనారాయణ, ప్రభాకర్‌రావు, బీఎల్.నాయుడు, గిరిధర్ సింగ్, తారాసింగ్, నారద, తిలావత్, సుబ్బీరావు, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





శేరిలింగంపల్లిలో కురుస్తున్న వర్షం, విపరీతమైన ట్రాఫిక్ ప్రయాణికుల పాట్లు



మియాపూర్ ప్రాంతంలో వర్షంలో ట్రాఫిక్

ఒకవైపు వర్షం.. మరోవైపు ట్రాఫిక్

ఎడతెరపిలేని వర్షంతో ప్రయాణికుల ఇక్కట్లు

గచ్చిబౌలి, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శనివారం సాయంత్రం కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదనీరు రోడ్లపై చేరడంతో వాహనాలు నెమ్మదిగా కదలడంతో ట్రాఫిక్‌జాంతో వాహన దారులు అవస్థలు పడ్డారు. వర్షంలోనే రాకపోకలు సాగించారు. రోడ్లపై నిలిచిన వరదనీటిని మాన్‌సూన్ టీంలు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా షాపింగ్‌కు వచ్చేవారితో రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి. వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.



అధికారులతో కలిసి స్కూల్ భవన సమీక్షలో పాల్గొన్న మహేష్ యాదవ్

పాఠశాలలో వసతుల ఏర్పాటు

మియాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మదీనగూడ ప్రభుత్వ పాఠశాలలో కొత్త భవనాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. హఫీజ్ పేట్ డివిజన్ మదీనగూడ ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన భవన సమీక్షలో, జీహెచ్ఎంసీ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్ పాల్గొన్నారు. నూతన భవనాల నిర్మాణం, వసతుల కల్పన, 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్, వరదనీరు రాకుండా ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారుల సహాయ సహకారాలను తీసుకొని త్వరలో స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.



ఫన్ పెయింటింగ్

మదీనగూడ జీఎస్ఎం మాల్‌లో శనివారం నిర్వహించిన ఫన్ పెయింటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలు, పెద్దలు. - మియాపూర్, (ఆంధ్రజ్యోతి)



టీడీపీ సీనియర్ నాయకులు కూన వెంకటేష్‌గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ - హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

రాజీయే రాజమార్గం

- లోక్ అదాలత్‌లో కేసులకు శాశ్వత పరిష్కారం
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఇరుపక్షాల ఆమోదంతో కేసులకు సత్వర, శాశ్వత పరిష్కారం చూపించేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 3వ అదనపు న్యాయమూర్తి (ఏడీజే) ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. కూకట్‌పల్లి కోర్టులో శనివారం నిర్వహించిన 3వ జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, న్యాయం కోసం ఒకరిపై మరొకరు కేసు పెట్టుకోవడం వల్ల సమయం, డబ్బు వృథా కావడంతో పాటు మానసిక వేదన ఎంతో ఉంటుందన్నారు. రాజీయే రాజమార్గంగా భావించి ఇరుపక్షాలు అంగీకరిస్తే లోక్ అదాలత్ తీర్పు తుది తీర్పు అవుతుందన్నారు. కోపతాపాలకు పోయి పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగే వారికి పోలీసులు, న్యాయ వాదులు లోక్ అదాలత్ ద్వారా వారి కేసులకు పరిష్కారం చూపడంలో కీలకంగా వ్యవహరిస్తూ పెండింగ్ కేసులను తగ్గించేందుకు కృషి చేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేసు ఏదైనా సరే ఇరు పక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా తీర్పు ఉంటుందన్నారు. ఇక్కడ మీకు న్యాయమూర్తి క్లీన్ చిట్ ఇచ్చారంటే పై కోర్టుల్లో అప్పీల్‌కు కూడా అవకాశం ఉండదన్నారు. కూకట్‌పల్లి కోర్టులో 5,832 కేసులకు పరిష్కారం లభించడం సంతోషంగా ఉందన్నారు.

జగద్గిరిగుట్ట సీఐగా వెంకటేశం



జీడిమెట్ల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట సీఐగా బి.వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనర్ అవినాష్‌మహంతి ఆదేశాలు జారీ చేశారు. వెంకటేశం ప్రస్తుతం కూకట్‌పల్లి డీఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఇలా ఉండగా, జగద్గిరిగుట్ట సీఐగా పనిచేస్తున్న కేతూరి నర్సింహను ఐటీసెల్ సీపీఓకు బదిలీ చేశారు. జగద్గిరిగుట్ట సీఐగా బాధ్యతలు చేపట్టి ఏడాది కూడా పూర్తి కాకముందే నర్సింహపై బదిలీ వేటు వేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది.



ఎంపీ ఈటలకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న విశ్వకర్మ సంఘం సభ్యులు

బ్రహ్మంగారి యజ్ఞమహోత్సవానికి రండి

జీడిమెట్ల, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట కొండపై ఈనెల 17న బ్రహ్మంగారి ఆలయంలో నిర్వహించే యజ్ఞమహోత్సవానికి హాజరు కావాల్సిందిగా ఎంపీ ఈటల రాజేందర్‌కు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కోరారు. తప్పకుండా హాజరవుతానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేకే శేఖర్‌యాదవ్, హనుమంతచారి, శ్రీనివాస్‌చారి, మనోహర్, శ్రీశైలం, వేణుచారి పాల్గొన్నారు.



విజయ్‌శేఖర్ గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

● కార్పొరేటర్ విజయ్‌శేఖర్ గౌడ్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సమస్యల పరిష్కారామే ధ్యేయంగా పని చేస్తున్నాని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ్‌శేఖర్ గౌడ్ అన్నారు. డివిజన్‌లోని గిరినగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాలని కోరుతూ స్థానికులు ఆయనను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలోనే భూగర్భ డ్రైనేజీ పనులు, మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులను పూర్తి చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు.



సాయి ఎవెన్యూ అపార్టుమెంట్ వద్ద ధ్వంసమైన మ్యాన్‌హోల్, పక్కన ఏర్పడిన గుంత

మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయాలి

నిజాంపేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ విజయ్‌పురి కాలనీ, ఎన్టీఆర్ నగర్ ఆరంభంలో సాయి ఎవెన్యూ అపార్టుమెంట్ కూడలి వద్ద రోడ్డుపై మ్యాన్‌హోళ్లు పగిలి, దాని చుట్టూ రోడ్డు గుంతలుగా మారింది. ఈ సమస్యతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో రెండు చోట్ల మ్యాన్‌హోల్స్ పగిలిపోయి, ఆ ప్రాంతంలో గుంతలు ఏర్పడడం, అందులో వర్షపు నీరు చేరడం వంటి సమస్యతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు నరకయాతన పడుతున్నారు. మున్సిపల్ అధికారులు ఈ మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని సాయి ఎవెన్యూ అపార్టుమెంట్ వాసి, సీనియర్ సిటిజన్ ఉదయ్‌కుమార్ కోరారు.



కైసర్‌నగర్- మహాదేవపురం ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంత

రోడ్డుపై గుంతలను పూడ్చండి

గాజులరామారం, సెప్టెంబరు 13 (ఆంధ్ర జ్యోతి) : రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం లోని కైసర్‌నగర్ ప్రధాన రోడ్డు నుంచి మొదలుకొని మహాదేవపురం వరకు ప్రధాన రోడ్డు వరకు లోతైన గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ గుంతల్లో మురుగు నీరు వచ్చి చేరడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ప్రమాదాలు జరగకుండా తక్షణమే మరమ్మతుల కోసం మాన్‌సూన్ బృందం అందు బాటులో ఉన్నా, గుంతలను పూడ్చడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



పద్మానగర్‌లో డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురుగు

వర్షంతో పొంగిపొర్లిన మ్యాన్‌హోళ్లు

● మురుగు ప్రవాహంతో ప్రజలకు ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2లో వరదనీరంతా డ్రైనేజీ పైప్‌లైన్‌లో చేరడంతో మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు పొంగి రోడ్లపై పారింది. మురుగు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అదే విధంగా వాజ్‌పేయినగర్‌లోనూ వరదనీటి సమస్య తలెత్తింది. వర్షం వచ్చిన ప్రతిసారీ వరదనీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

'సారథి'తో వాహనదారులకు అవస్థలు

● స్లాట్ బుకింగ్‌లో ఇబ్బందులు
● తామేమీ చేయలేమంటున్న అధికారులు
● రూ.500లు తీసుకొని స్లాట్ బుక్ చేస్తున్న దళారులు



మేడ్చల్ ఆర్‌టీఏ కార్యాలయం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీఏ సేవలను మరింత సులభం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సారథి పోర్టల్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైవింగ్, లెర్నింగ్ లైసెన్స్‌ల కోసం సారథి పోర్టల్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవడం సాధ్యం కాక పలువురు వాహనదారులు మేడ్చల్ ఆర్‌టీఏ కార్యాలయం వద్ద దళారులను ఆశ్రయిస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకోవడంలో సమస్యలు వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్తే తామేమీ చేయలేమని చేతులెత్తేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. లెర్నింగ్ లైసెన్స్ కోసం స్లాట్ బుక్ చేసుకుంటే డాక్యుమెంట్స్ మూడుసార్లు అప్‌లోడ్ చేసుకోవాల్సి వస్తోందని, ఓటీపీ రెండు సార్లు రావడంతో అది చూసుకునే లోపే సర్వర్ డౌన్ అని వస్తోందని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దండుకుంటున్న ఏజెంట్లు..

మేడ్చల్ ఆర్‌టీఏ కార్యాలయం పరిధిలో ఇదే అదనుగా భావించిన కొంత మంది ఏజెంట్లు పైప్‌లైన్, హైటెన్షన్ రోడ్డులో, అంగడిపేట గ్రామం, కార్యాలయం గేటు సమీపంలో, డ్రైవింగ్ స్కూల్స్, కార్లలో ల్యాబ్ ట్యాప్‌ల్లో సారథి స్లాట్ బుకింగ్‌లు చేస్తున్నారని పలువురు చెప్తున్నారు. ఏజెంట్లను ఆశ్రయిస్తే సారథి స్లాట్ బుకింగ్ తొందరగా అవుతోందని, సామాన్య వాహనదారులకు మాత్రం కావడం లేదని అంటున్నారు. ఏజెంట్లు అదనంగా రూ. 500 వసూలు చేస్తున్నారని లక్ష్మీ (పేరు మార్చాం) అనే మహిళ ఆరోపించింది. సారథి పోర్టల్‌లో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

కొంత మంది ఏజెంట్లు అధికారుల అండతో సారథి సాంకేతిక సమస్యలను క్యాష్ చేసుకుంటున్నారు. ఆర్‌టీఏ కార్యాలయంలో ఏ పని కావాలన్నా ఏజంట్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉందని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సారథి పోర్టల్‌లోని సాంకేతిక సమస్యలను తొలగించి, వాహనదారులకు మెరుగైన సేవలను అందించాలని పలువురు కోరుతున్నారు.

రాజీయే రాజమార్గం

● లోక్ అదాలత్‌లో కేసులకు శాశ్వత పరిష్కారం
● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 3వ అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఇరుపక్షాల ఆమోదంతో కేసులకు సత్వర, శాశ్వత పరిష్కారం చూపించేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 3వ అదనపు న్యాయమూర్తి (ఏడీజే) ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. కూకట్‌పల్లి కోర్టులో శనివారం నిర్వహించిన 3వ జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, న్యాయం కోసం ఒకరిపై మరొకరు కేసు పెట్టుకోవడం వల్ల సమయం, డబ్బు వృథా కావడంతో పాటు మానసిక వేదన ఎంతో ఉంటుందన్నారు. రాజీయే రాజమార్గంగా భావించి ఇరుపక్షాలు అంగీకరిస్తే లోక్ అదాలత్ తీర్పు తుది తీర్పు అవుతుందన్నారు. కేసు ఏదైనా సరే ఇరు పక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా తీర్పు ఉంటుందన్నారు. కూకట్‌పల్లి కోర్టులో 5,832 కేసులకు పరిష్కారం లభించడం సంతోషంగా ఉందన్నారు. 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి సి.పావని, బార్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పున్నారెడ్డి

గాజులరామారం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. బ్లూమ్స్ అకాడమీలో మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 16 మంది విద్యార్థులు బెంగళూరులో జరుగుతున్న నేషనల్ కరాటే చాంపియన్ షిప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గాజులరామారంలోని కరాటే హాల్‌లో బెంగళూర్‌కు వెళ్తున్న విద్యార్థులకు పున్నారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్‌లో రాణించి, అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఆయన ఆంకాక్షించారు. కరాటే పోటీలకు ఎక్కడకు వెళ్లినా మీకు నా సహాయ సహకారాలు ఉంటాయని విద్యార్థులకు పున్నారెడ్డి హామీ ఇచ్చారు.



ముద్దాపురం కాలనీ నుంచి వెంకటేశ్వరనగర్ వెళ్లే రోడ్డుపై పారుతున్న వరద నీరు



వెంకటేశ్వరనగర్‌లో ఓపెన్ నాలాపై నిర్మించిన స్లాబ్‌లు

నాలా ఆక్రమణతో వరదనీటి సమస్యలు

● కాలువను కబ్జాచేసి ఇళ్ల నిర్మాణం
● రోడ్లను ముంచెత్తుతున్న నీరు
● అవస్థలు పడుతున్న ప్రజలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల పారిశ్రామికవాడ నుంచి, ఫాక్స్‌సాగర్ నుంచి వచ్చే వరదనీరు కింది ప్రాంతమైన బాలానగర్ మీదుగా హుస్సేన్ సాగర్ వైపు వెళ్లేందుకు దశాబ్దాల క్రితం కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని వెంకటేశ్వరనగర్, వాణీనగర్, శ్రీనివాస్‌నగర్, గణేష్‌నగర్ మీదుగా ఓపెన్ నాలాను నిర్మించారు. గతంలో పంట పొలాలు ఉండటంతో పెద్దగా ఉన్న ఈ ఓపెన్ నాలా వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తేవి కావు. అయితే, ప్రస్తుతం నగరం విస్తరించడంతో పాటు నిర్మాణాలు పెరిగిపోయాయి. నాలాకు ఇరువైపులా ఇళ్లు నిర్మించడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో నాలాను ఆక్రమించడంతో కుంచించుకుపోయింది.

అంతేకాకుండా వెంకటేశ్వరనగర్‌లోని ఓపెన్ నాలాపై ప్రతి ఇంటి నిర్మాణదారుడు సిమెంట్‌తో స్లాబ్‌లను నిర్మించారు. దీంతో వర్షం వచ్చిన ప్రతిసారి వరదనీరు కాలువలోంచి కాకుండా రోడ్డుపై ప్రవహిస్తోంది. వాహనదారులు, పాదచారులు ఆ నీటిలో నుంచే వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. కాలువపై ఉన్న స్లాబ్‌లను తొలగిస్తే వరదనీటి సమస్య కొంతైనా తగ్గుతుందని ఈ ప్రాంత వాసులు అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నాలా స్లాబ్‌లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

స్లాబ్‌లు పగిలిపోయి, చెత్త పేరుకుపోయి !

● అధ్వానంగా తయారైన వర్షం నీటి నాలాలు
● సర్వీసు రోడ్డుపై పారుతున్న వరద



నాలాలో ప్రవహించాల్సిన వర్షపు నీరు రోడ్డుపై పారుతున్న దృశ్యం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఎన్‌హెచ్-44 రహదారికి ఇరు పక్కలా వర్షం నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన నాలాల్లో కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయి, మరికొన్ని ప్రాంతాల్లో నాలాపై ఏర్పాటు చేసిన స్లాబ్‌లు పగిలిపోయి వర్షం నీరు సర్వీస్ రోడ్డులో ప్రవహిస్తోంది. ఇటీవల వర్షపు నీరు పోయేలా సర్వీస్ రోడ్డులో నాలాలను నిర్మించగా, ఆరు నెలలకే వాటిపై వేసిన స్లాబ్ పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్, పిస్తాహౌజ్, దండమూడి ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో పగిలిపోయింది. పాదచారులు సర్వీస్ రోడ్డుపై వెళ్దామంటే నడవడానికి వీలు లేకుండా వాహనాలు దూసుకొస్తున్నాయని, దీంతో నాలాపై నడుద్దామనుకుంటే స్లాబ్ పగిలిపోవడంతో ప్రమాదానికి గురవుతామని భయమేస్తోందని స్థానికులు వాపోతున్నారు. నాలుగు రోజుల క్రితం ఓ వృద్ధుడు ఈ ప్రాంతంలో నాలాలో పడి గాయపడిన విషయం తెలిసిందే. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ ధనదాహంతో చేపట్టిన నాసిరకం పనులు నాలాలపై వేసిన స్లాబ్‌లు కొద్ది రోజులకే పగిలిపోతున్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పగిలిపోయిన స్లాబ్‌లకు మరమ్మతులు చేయించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



వర్షంలో గొడుగు సహాయంతో వెళ్తున్న సైక్లిస్టు



వర్షంలోనూ తప్పని ద్విచక్రవాహనదారుడి ప్రయాణం



పరదా కప్పుకొని ట్రాక్టర్ ట్రాలీలో వెళ్తున్న కూలీలు

భారీ వర్షం .. రోడ్లు జలమయం

● అవస్థలు పడ్డ పాదచారులు, వాహనదారులు

నిజాంపేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రోడ్లపై నీరు చేరడంతో పాదచారులు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉదయం నుంచే వర్షం కురువగా, మధ్యాహ్నం రెండున్నర గంటలకు నిజాంపేట, బాచుపల్లి, ప్రగతినగర్ ప్రాంతాల్లో భారీగా కురిసింది. దీంతో రోడ్డుపై భారీగా వరద నీరు చేరడంతో అక్కడక్కడా ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడ్డాయి.



బైక్‌పై గొడుగుతో వెళ్తున్న యువతీ యువకులు



సత్కారం పొందిన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే వివేకానంద్, సంఘం సభ్యులు

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ మండలంలోని గుర్తింపు పొందిన స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొంపల్లి పురపాలక సంఘంలోని సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ఆయన 20 మంది ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందేశారు. అంతకు ముందు కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ కళాశాల చైర్మన్ సుందర్‌రాజన్, కుత్బు ల్లాపూర్ మండలంలో గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దూలపల్లి రోడ్డుపై అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలు

రోడ్డుపై భారీ వాహనాల పార్కింగ్

● రాకపోకలకు ఇబ్బందులు ● పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

జీడిమెట్ల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని దూలపల్లి రోడ్డుపై వాహనాల అక్రమ పార్కింగ్‌తో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్ల కొందరు రోడ్డుపైనే భారీ వాహనాలను పార్కింగ్ చేయడం, స్టీల్ లోడ్‌తో ఉన్న వాహనాలను రోడ్డుపైనే మలుపు తిప్పడంతో ఈ రోడ్డుపై ప్రయాణం ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతోంది. జేఈటీఎల్ నుంచి దూలపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా కొత్తగా స్టీల్ ట్రేడర్స్‌ను ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో వివిధ పనులపై వెళ్లేవారు, విధులకు వెళ్లే కార్మికులు సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు. ట్రాఫిక్ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుని అక్రమంగా రోడ్డుపై వాహనదాలను పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం రోడ్డుపై..

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీ నుంచి నుంచి హెచ్ఎంటీ రోడ్డు వరకు గల సర్కిల్ కార్యాలయం రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతుండేవి. దీంతో అధికారులు లక్షలాది రూపాయలు వెచ్చించి రోడ్డును విస్తరించి డివైడర్‌ను సైతం నిర్మించారు. అయితే, ఇటీవల ఈ రోడ్డుపై కొందరు భవన నిర్మాణ రంగానికి చెందిన వాహనాలను, ట్రాక్టర్లను నిలపడం వల్ల సాయంత్రం సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది.. రోడ్డంతా వాహనాలను నిలుపుతుండటంతో రాత్రి సమయంలో వాహనదా రులు వాటిని ఢీకొని ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో రోడ్డుపై పార్కింగ్ చేసిన భవన నిర్మాణ రంగ వాహనాలు

పేకాట రాయుళ్ల అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లిలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడిచేసి ఎనిమిది మంది ని శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. వివేకానందనగర్‌లోని షారుదయా నిలయం ఫ్లాట్ నంబర్ 102లో డబ్బులతో త్రీ కార్డ్స్ పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేశారు. నిర్వాహకుడు దాసరి శ్రీనివాస్, వకట రామకృష్ణ, వడ్డెర రాములు, యనమల నాగేశ్వరరావు, కుంటాల మల్లికార్జున, రాంరెడ్డి గంగాధర్‌రెడ్డి, కుంచాల మాలకొండయ్య, బత్తుల వెంకటరత్నం ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.55,670 నగదు, మూడు సెట్ల ప్లే కార్డ్స్, ఎనిమిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని ఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.